**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**జాతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 14.04.2024** **సమయం: 18. 10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. వచ్చే లోక్ సభ ఎన్నికలకు గాను 'సంకల్ప్ పత్ర్ ' పేరిట ఈరోజు బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద వచ్చే ఐదేళ్ళ పాటు ఉచిత రేషన్ సౌకర్యాన్ని కొనసాగించనున్నట్లు, ఆయుష్మాన్ భారత్ యోజన పరిధిలోకి వృద్ధులను తీసుకురానున్నట్ల బీజేపీ 'సంకల్ప్ పత్ర్ ' లో పేర్కొంది.
2. సంకల్ప్ పత్ర్ పేరిట బీజేపీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో విలువ లేని ఓ బ్యాంకు ఇచ్చిన చెల్లని చెక్కు లాంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.
3. భారత రాజ్యాంగ రూపకర్త , భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు జరిగాయి.
4. హైదరాబాద్ నగరంలో నీటి సరఫరాలో అంతరాయం కలిగినా, నిర్వహణా లోపాలు ఏర్పడినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలంగాణ పురపాలక, పట్టణాభివృద్ధి మండలి ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను హెచ్చరించారు.

---------

**BJP – MANFESTO**

వచ్చే లోక్ సభ ఎన్నికలకు గాను 'సంకల్ప్ పత్ర్ ' పేరిట బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. ఈరోజు న్యూఢిల్లీలోని బీజెపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ , పార్టీ అధ్యక్షుడు జె.పి.నడ్డా, పార్టీ సీనియర్ నేతలు రాజ్ నాధ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్ సమక్షంలో మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద వచ్చే ఐదేళ్ళ పాటు ఉచిత రేషన్

సౌకర్యాన్ని కొనసాగించనున్నట్ల, ఆయుష్మాన్ భారత్ యోజన పరిధిలోకి వృద్ధులను తీసుకురానున్నట్ల బీజేపీ 'సంకల్ప్ పత్ర్ ' లో పేర్కొంది.

ఎన్ ఎస్ డి

BJP- Manifesto-Kishan Reddy:

BJP ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అంశాలు కేవలం ఎన్నికల హామీలు కాదనీ, ఇచ్చిన హామీలను అమలుచేసే సంకల్పం తీసుకుని సంకల్ప్ పత్రను విడుదల చేశీనట్లు కేంద్ర మంత్రి, BJP రాష్ట్ర అధ్యక్షులు G కిషన్ రెడ్డి చెప్పారు. పార్టీ సాధించిన విజయాలపై రూపొందించిన వికసిత్ భారత్ డిజిటల్ క్యాలండర్ ను కిషన్ రెడ్డి హైదరాబాద్ లో ఈ సాయంత్రం ఆవిష్కరించారు. వచ్చే ఐదేళ్లు యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన ఎజెండాగా పార్టీ పనిచేస్తుందన్నారు. 2029 వరకు పేదలకు ఉచిత రేషన్ పథకం కొనసాగుతుందనీ,
పైపు ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందించటంతో పాటూ, ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా 5 లక్షల రూపాయిలవరకు ఉచిత వైద్యాన్ని పటిష్టంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలుతో పాటు వన్ నేషన్ -వన్ ఎలక్షన్ విధానాన్ని తీసుకొచ్చేలా సంకల్ప్ పత్రలో హామీ ఇచ్చినట్లు చెప్పారు. రానున్నరోజుల్లో పేదలకు మరో మూడు కోట్ల ఇళ్ళ నిర్మాణం చేయనున్నట్లు, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.
దేశంలోని పోస్టాఫీసులని పెంచి, సోషల్ సెక్యూరిటీ కేంద్రాలుగా ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గిగ్ వర్కర్స్, ఆటో, ట్యాక్సీ కార్మికులకు చట్టబద్ధత కల్పిస్తూ ఈ-శ్రమ్ కార్డు కింద రిజిస్ట్రేషన్ చేయించి వారి కుటుంబాలకు విద్య, వైద్యం, ఇన్సూరెన్స్, పెన్షన్ సదుపాయాలు కల్పిస్తామని, రానున్న రోజుల్లో దేశాన్ని ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. ఫార్మా, సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్, లీగల్ ఇన్సూరెన్స్, వాహన రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌ల ఏర్పాటు చేస్తామనీ అన్నారు. గతంలో చెప్పినట్లు తెలంగాణ బిల్లుకు బిజెపి మద్దతు ఇచ్చి..ఇచ్చిన హామీలను అమలుచేసినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

---MSL

సిఎం రియాక్షన్

సంకల్ప్ పత్ర్ పేరిట బీజేపీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో విలువ లేని  ఓ బ్యాంకు ఇచ్చిన చెల్లని చెక్కు లాంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. సామాజిక మాధ్యమంలో ట్వీట్  చేసి సందేశంలో రేవంత్ రెడ్డి, 2004లో బీజేపీ భారత్ వెలిగిపోతోందని నినాదం ఇచ్చింది, ఇప్పుడు 'వికసిత్ భారత్ ' అని  ఆ నినాదాన్ని మార్చిందని ఎద్దేవా చేశారు. అప్పట్లో సోనియాగాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు బీజేపీని తిరస్కరించారని ఇప్పుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆ పార్టీని ఓడిస్తారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

- ఎక్స్

**CONGRESS**

రానున్న లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సన్నద్ధత గురించి సమీక్షించడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు, ముఖ్యమైన నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన ఏఐసీసీ కార్యదర్శులు, లోక్ సభ నియోజకవర్గాల ఇన్ ఛార్జ్ లూ, అభ్యర్థులతో చర్చలు జరుపుతారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ 14 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఖమ్మం, కరీంనగర్, వరంగల్ స్థానాలకు పలు కారణాల వల్ల అభ్యర్థులను ఇప్పటివరకూ ఖరారు చేయలేదు.

**DESK**

**AMBEDKAR**

రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దపల్లి పట్టణంలోని మంథనిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధరబాబు అంబేద్కర్ కు నివాళులర్పించారు. పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రావీణ్యాన్ని మెరుగుపరిచేందుకు గాను రాష్ట్రంలోని

మొత్తం 119 నియోజకవర్గాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్లో సీనియర్ నేత, పార్టీ ఉపాధ్యక్షులు కుమార్ రావు అంబేద్కర్ కు నివాళులర్పించారు.

డెస్క్ , పీటీసీలు

**ADD AMBEDKAR (SUITABLY)**

ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి విక్రమార్క డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి నివాళులర్పించారు.

**DESK**

**AMBEDKAR DISTRICTS**

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు జరిగాయి. మంత్రులు, జిల్లా కలెక్టర్లు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**PTC'S**

**WATER**

హైదరాబాద్ నగరంలో నీటి సరఫరాలో అంతరాయం కలిగినా, నిర్వహణా లోపాలు ఏర్పడినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలంగాణ పురపాలక, పట్టణాభివృద్ధి మండలి ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను హెచ్చరించారు. ఈరోజు జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోని లైన్ మెన్ల పనితీరును నిరంతరం గమనించాలని సూచించారు. నీటి సరఫరా, నాణ్యతలో హెచ్చుతగ్గులు ఉన్నట్లయితే సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి ట్యాంకర్ల బుకింగ్ లు, డెలివరీల గురించి కూడా ఆయన సమీక్షించారు. మీరాలం, అసిఫ్ నగర్ లోని ఫిల్టర్లను పరీక్షించి అవసరమైన మరమ్మత్తులు చేయాలని, తద్వారా వాటిని వంద శాతం వినియోగించాలని సూచించారు. జంట జలాశయాల నుంచి అదనంగా 20 మిలియన్ లీటర్ల నీటిని వాడుకోనున్నట్లు తెలిపారు.

**DESK**

**FIRE**

తెలంగాణ వ్యాప్తంగా అగ్నిమాపక భద్రతా వారోత్సవ నేడు ప్రారంభమయ్యాయి. అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటూ దేశ సంపదను కాపాడుకుందాం అనే నినాదంతో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ డైరక్టర్ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ సమీపంలోని వట్టినాగులపల్లిలో గల అగ్నిమాపక శిక్షణా కేంద్రంలో వారోత్సవాలను నాగిరెడ్డి ప్రారంభించారు.

**DESK**

పొన్నం ప్రభాకర్

10 ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు చేసిన అన్యాయాల పై కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన దీక్ష చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం అయిన నిరసన దీక్ష మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ - కాంగ్రెస్ గ్యారంటీల గూర్చి ప్రశ్నించేముందు గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏమి చేసిందో చెప్పాలని బండి సంజయ్ ను ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలే గడిచాయని, గత పదేళ్ళ బీజేపీ వైఫల్యాల గురించి తెలంగాణ ప్రజలకు తెలుపుతామని పొన్నం ప్రభాకర్ అన్నారు.

(PTC)

**HAREESH RAO**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాకే లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీతో పాటు బోనస్ ఇవ్వాలని కోరారు.

**DESK**

**JAGAN**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిన్న విజయవాడలో ఎన్నికల ప్రచార సమయంలో జరిగిన దాడిపై సింగ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ

పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాడి చేసినవారిని పట్టుకునేందుకు 10 మంది సిబ్బందితో 6 బృందాలు ఏర్పాటు చేశారు.

**DESK**

**FLIGHT**

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల వల్ల భారత విమానయాన సంస్థలు టెల్ అవీవ్, ఇజ్రాయెల్ కు నడుస్తున్న తమ కార్యకలాపాలను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించే అవకాశం ఉంది. ఎయిర్ ఇండియా, విస్తారా సంస్థలు యూరప్, అమెరికాలకు నడుస్తున్న తమ విమానాలలో ప్రయాణీకులు, సిబ్బంది భద్రతా దృష్ట్యా ఇరాన్ వాయు మార్గం నుంచి కాకుండా సుదూర మార్గాలను ఎంచుకున్నట్లు ప్రకటించాయి.

**DESK**

**WATER:** Telangana Muncipal Administration and Urban Development Principal Secretary M. Dhana Kishored warned officials of action if the water supply is effected deliberately during a review meeting held today he asked officials to make sure there were no interruptions in the drinking water supply in the Hyderabad city. He also asked officials about tanker bookings and delivery, the functioning linemen and other important issues regarding water supply. He asked officials to monitor linemen on ground level. He also asked officials to suspend crew responsible for fluctuations in water supply and quality. He further informed that an additional 20 million letters of waters is being extracted from the twin reservoirs for usage in the city. He also asked officials to take up repair works of filters beds in Meeralam and asif nagar to ensure that their function at 100% capacity to ensure future water needs. He also informed officials that the water board will provide an option to increase the size of the connection to prevent tanker booking. He asked officials to setup additional filling station and points to meet the need in high demand areas. DESK—14

**CONGRESS**: AICC General Secretary KC Venugopal is arriving Hyderabad to preside at a key party meeting in the evening as part of the preparations for the upcoming Loksabha elections. TS Chief Minister and TPCC Chief A Revanth Reddy, AICC State Incharge Deepa Dasmunshi, Ministers and other important leaders will attend the meeting. He will also meet AICC secretaries, Incharges of Loksabha constituencies and